ఆధారాలు లేకుండా అరెస్టు...

విశాలాంధ్ర-తాడికొండ : రాజమండ్రి సెంట్రల్ జైలులో జైలు శిక్ష అనుభవిస్తున్న నారా చంద్రబాబునాయుడును ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆరోపించారు. చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న నిరాహార దీక్ష ఆదివారానికి 26వ రోజుకు చేరింది. శనివారం గుంటూరు నగరంలో జరిగిన సత్యాగ్రహ ర్యాలీకి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఐటీ రంగం కృష్ణా జలాల పంపిణీ పోలవరం ప్రాజెక్టు దాని ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంచర్ల శివరామయ్య, తలసిల ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన్ రావు, నీలాల కృష్ణారావు, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ అలీ, షేక్ యాసిన్, పరుసూరి శివ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వెంకట సుబ్బయ్య మరణం సమాజానికి తీరని లోటు

విశాలాంధ్ర-తెనాలి : సీనియర్ సిటిజన్ సభ్యులు, కార్మిక నాయకులు కంచర్ల వెంకట సుబ్బయ(75) హఠాన్మరణం తీరని లోటని సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుపల్లి సింగారావు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకట సుబ్బయ్య భౌతికకాయాన్ని ఆదివారం సందర్శించిన సింగారావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ కంచర్ల సుబ్బయ్య అనేక దశాబ్దాలుగా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని మానవతావాదిగా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరణం యావత్ సమాజానికి తీరని లోటని అన్నారు. ఆయనకి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారన్నారు. సింగారావుతో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదల కోటేశ్వరరావు, విష్ణుశెట్టి మాధవరావు, ఆకుల శ్రీనివాసు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

'మాట' ఉత్సవాలకు శాంతమూర్తికి ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా న్యూజిలాండ్‌లో ఈ నెల 28వ తేదిన జరుగబోయే మన ఆంధ్రా తెలుగు అసోసియేషన్-న్యూజిలాండ్(మాట-ఎన్‌జెడ్) ఉత్సావాలకు చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా, అవర్ స్టేట్ అవర్ లీడర్, వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జి.శాంతమూర్తికి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా శాంతమూర్తి మాట్లాడుతూ మాట ఉత్సవాలకు తనకు ఆహ్వానం అందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జగనన్న పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ సుపరిపాలన దిశగా ఎలా రూపాంతరం చెందుతుందనే విషయాలను అక్కడి తెలుగు వారికి తెలియజేయనున్నట్లు తెలిపారు.

డాక్టర్ బాలగోపాల్ వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు : మానవ హక్కుల వేదిక నిర్మాత డాక్టర్ బాలగోపాల్ 14వ వర్ధంతి కార్యక్రమం పొన్నూరు పట్టణంలోని మానవ హక్కుల వేదిక కార్యాలయంలో ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు జీఎస్ రాయల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు డాక్టర్ టి.రాజారావు మాట్లాడుతూ మానవ హక్కులను నిర్వహించి స్వతంత్ర ఆలోచనలలో ఎదిగి సామాజిక ఉద్యమాల స్ఫూర్తితో హక్కుల ఉద్యమాలను ముందుకు తీసుకువెళ్లిన బాలగోపాల్ అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు.

పుస్తకావిష్కరణ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 14వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురించిన కొమురం భీమ్ పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని విరసం రాష్ట్ర నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్-జాషువా-పూలే-పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్ అధ్యక్షతన కొమురం భీమ్ పుస్తకావిష్కరణ సభ ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన విరసం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భంగ్యా భూక్యా, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి, ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ పేరం శివ నాగేశ్వరరావు, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ నిర్వాకులు గీతా రామస్వామి పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో భీమ్ సేనా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం, సామాజిక కార్యకర్త నాదెండ్ల బ్రహ్మయ్య, భారత్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు మంచాల జోసెఫ్, బత్తుల కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర-తాడేపల్లి: హైదరాబాద్ కు చెందిన కాసుల చిత్రకళ అకాడమీ నిర్వహించిన అంతర్జాతీయ చిత్రకళా పోటీలలో రామాయణం అంశం పై వడేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు. వారిలో యస్.శిరీష10వ తరగతి విద్యార్థిని కాంస్య పతకం సాధించగా 12 మంది విద్యార్థులు ప్రశంసా పత్రములు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు విద్యార్థులను అభినందించారు. చిత్రకాళా ఉపాధ్యాయులు సీహెచ్ సత్యనారాయణ, జోజప్ప, బుజ్జిబాబు, సుందరరాజు, పద్మావతి, జ్ఞానజ్యోతి తదితర ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక శ్రీ హనుమాన్ ఆదర్శ సేవా సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ, ఉచిత బియ్యం కమిటీ చైర్మన్ పోలేపల్లి వెంకట సుబ్రమణ్యం, సేవా సమితి పాలక కార్యవర్గ సభ్యులు, ఉచిత బియ్యం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత బియ్యం, నిత్యావసర వస్తువులు వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దాతలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు 25వ రోజుకు చేరుకున్నాయి. "బాబుతో -నేను" పేరుతో మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సగర సామాజికవర్గం ఆధ్వర్యంలో ఆదివారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. టీడీపీ సగర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మహిళ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, గుంటూరు పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. గుంటూరు పార్లమెంట్ సగర సాధికార సమితి అధ్యక్షులు పందేటి తిరుపతయ్య, మంగళగిరి రూరల్ మండల బీసీ సెల్ అధ్యక్షులు కఠారి అప్పారావు, రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

త్వరలో బ్రహ్మనంద రెడ్డి స్టేడియం అభివృద్ధికి డైరెక్టర్లు, కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పది రోజుల్లో బ్రహ్మనంద రెడ్డి స్టేడియం అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు, కార్యవర్గాన్ని పూర్తి స్థాయిలో ఏర్పాటుకు తీర్మానించినట్లు మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మనందరెడ్డి స్టేడియం నందు పరిసరాల పరిశుభ్రత-శ్రమదానం,అలాగే బ్రహ్మనంద రెడ్డి స్టేడియం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ గోలి లక్ష్మయ్య బ్రహ్మనంద రెడ్డి స్టేడియం అభివృద్ధి కమిటీ విధి విధానాలు... సలహాలుపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ సహకారంతో స్టేడియాన్ని దశల వారీగా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. స్టేడియంలో విద్యుత్ దీపాలు, త్రాగునీటి వసతులు కల్పించాలని అధికారులకు విన్నపం అందించాలని తీర్మానించినట్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ మీరావలి మాట్లాడుతూ స్థానిక ప్రముఖులతో పాటు హాజరైన 200 పైగా వాకర్స్, శ్రేయోభిలాషులు స్టేడియం అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు టీడీపీ ఇన్‌ఛార్జ్ నజీర్ అహ్మద్, టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, శివాలయం దేవస్థానం చైర్మన్ మాధవ్, సైకం శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, కార్యదర్శి వడ్రె సుబ్రమణ్యం, కోశాధికారి టీవీ సాయిరాం, ఎక్జిక్యూటివ్ మెంబర్ టి. తిరుపతిరెడ్డి, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతనం నుంచే సమాజహితం కోసం పాటుపడాలి

విశాలాంధ్ర-గుంటూరు : చదువుకి అండగా నిలవడంలో ఎప్పుడు ముందుండే తులసి రామచంద్ర ప్రభు, బీజేపీ నాయకులు తులసి యోగీష్ ఆదివారం చౌడవరంలోని చేతనపూరిలో హీల్(హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్) సంస్థలోని 125 మంది అనాథ బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రొఫెషనల్ కమిటీ మెంబెర్ తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా ఇలాంటి తల్లితండ్రులు లేని బాలబాలికలకు తోడ్పాటునివ్వడంలోనే దైవత్వం ఇమిడి ఉంటుందని, అందువలనే తమ కుటుంబంలో ఎటువంటి శుభకార్యం జరిగిన ఇటువంటి కార్యక్రమాలు చేస్తుంటామని చెప్పారు. అలాగే హీల్‌లో 10వ తరగతి పైబడి చదువుకునే విద్యార్థులకు తాను తన వంతుగా ఉపకారవేతనాలు అందజేస్తామని తెలియజేసారు. మీరు పెద్దవారైనా తరవాత ఉన్నత విలువతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలన్నారు. దేశం కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. శత్రువులని తరిమికొడుతూ దేశాభివృద్ధికీ కృషి చేయాలన్నారు. తులసి యోగీష్ మాట్లాడుతూ మా నాన్న తులసి ప్రభు స్కాలర్‌షిప్‌తో చదుకున్నారని, అందుకే తాము ఆ విషయాన్ని మరువకుండా ఇప్పటి వరకు కొన్ని వేలమంది విద్యార్థులకు రూ.20 కోట్లకు పైగా ఉపకారవేతనాలు, కొన్ని పాఠశాలలో ఆన్ ఇన్ బుక్స్, నోటు పుస్తకాలు, అల్పాహారం పంపిణీ చేస్తుంటామన్నారు. అందులో భాగంగానే హీల్ శరణాలయములో అన్నదానం చేస్తున్నామని చెప్పారు. అనంతరం పిల్లలకు స్వయంగా వడ్డించి, వారితో కలిసి తులసి రామచంద్ర ప్రభు, తులసి యోగీష్ సహపంక్తి భోజనాలు చేసారు. తులసి సీడ్స్ డైరెక్టర్ తులసి అరుణ, జేకే రాంబాబు, సుమతి, హీల్ కోఆర్డినేటర్ మరుద్వతి, సూపరింటెండెంట్ పద్మ, హోమ్ మదర్స్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌విత్‌యూ చారిటబుల్‌ట్రస్ట్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సమాజంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవసేవే మాధవ సేవ అనే నిర్వచనానికి సరైన అర్థం పలుకుతూ ముందుకు సాగుతున్న విఆర్‌విత్‌యూ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన విఆర్‌విత్‌యూ చారిటబుల్ ట్రస్ట్ ఐదో వార్షికోత్సవ వేడుకల్లో శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒక విద్యార్థిగా తాను చదువుకుంటూ సమాజం పట్ల బాధ్యత కలిగి తాను బ్రతుకుతున్న సమాజంలో సమాజానికి కొంత మేలు చేయాలని ఉద్దేశంతో పొరుగువారికి ఆపదలో ఉన్నవారికి అపన హస్తం అందిస్తూ సాయపడాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వాలంటీర్లు ఏర్పాటు చేసి సేవలందించడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ ఫౌండర్ అయ్యప్ప మాట్లాడుతూ సమాజంలో విద్య వైద్యం విషయంలో అనేకమంది ఇబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారందరికీ మనో ధైర్యాన్ని నింపి వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తూ ఆపదలో వున్న వారికి ఆపన్నహస్తాన్ని అందించేందుకు వీఆర్‌విత్‌యూ ట్రస్టు ఏర్పాటు చేయటం జరిగిందని , ఇప్పటివరకు రెండు వేల మంది వాలంటీర్లతో సేవలందిస్తున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా అత్యంత నిస్వార్థంగా పనిచేసిన పలువురికి అవార్డులతో సత్కరించారు. ఆపద్బాంధ సర్వీస్ సొసైటీ జాగర్లమూడి ఆంజనేయులు, పడాల చారిటబుల్ ట్రస్ట్ పడాల సూర్యప్రసాద్, వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ వివిధ ప్రాంతాలకు చెందిన ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అధికంగా మానసిక సమస్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి సమాజంలో అధికంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నారని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, కాటూరి మెడికల్ కాలేజీ మానసిక వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేష్‌కుమార్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో వివిధ రకాల మానసిక రుగ్మతల గురించి ఆరోగ్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ అందని స్థాయికి ఆశపడి ఆదుకోవాలని ప్రయత్నం చేసి ఫలితం లేక నిరుత్సాహంతో..మానసికంగా కృంగిపోవటం..అడ్డదారులలో లక్ష్యాలను చేధించే ప్రయత్నం చేసి ఇటు ప్రయత్నం చేసేవారు..అటు ప్రయత్నంలో నష్టపోయే వారు ఇరువురు మానసికంగా సమస్యలకు గురికావడం, అనవసర ఖర్చులు పెంచుకుని ఆ ఖర్చులకు తగిన ఆదాయం లేక మానసికంగా ఆందోళనకు గురికావడం జరుగుతుందన్నారు. పూర్వం ఉమ్మడి కుటుంబంలో సమస్యలు వస్తే తోడుగా అన్నదమ్ములు, పెద్దలు ఉండేవారని, కానీ నేడు ఆ పరిస్థితి కనుమరుగైందని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యలు వచ్చినపుడు మన మంచి కోరే వ్యక్తులతో పంచుకున్నప్పుడే మనసుకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. వయసు పెరిగే కొద్ది మతిమరుపు సమస్య కూడా పెరుగుతుందన్నారు. మతిమరుపు రాకుండా ఉండేందుకు పజిల్స్ చేయడం, కొత్త విషయాలు నేర్చుకునే ప్రయత్నం చేయడం లాంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరి మానస, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ రాజ రాజేశ్వరి, డాక్టర్ అపూర్వ, డాక్టర్ యాస్మిన్, డాక్టర్ లక్ష్మీలు మానసిక సమస్యలు గురించి అవగాహన కల్పించారు.

విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకం 'కన్న మాష్టార్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద విద్యార్థుల భవిష్యత్‌కు కన్న స్కూల్ పెట్టి ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తి కన్న మాష్టార్ అని ఎస్పై రమేష్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా నియమితులైన కన్న మాస్టర్‌ను స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలు (డీకే)ఆధ్వర్యంలో ఎస్పై రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పై రమేష్ మాట్లాడుతూ గొప్ప మానవతావాది కన్న మాష్టార్ అని కొనియాడారు. స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ కొండలు మాట్లాడుతూ మంచికి మారుపేరు కన్న మాష్టార్ అని, ఒక వైపు విద్యార్థులకు విద్యను అందిస్తూ..మరోవైపు ప్రజాసేవా కార్యక్రమాలు చేస్తూ మంచి మనస్సున్న విద్యాదాత కన్న మాష్టార్ అని ప్రశంసించారు. బీఆర్ అంబేద్కర్-జాషువా-పూలే-పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు విల్సన్ మాట్లాడుతూ గొప్ప విద్యాదాత కన్న మాష్టార్ అని పేర్కొన్నారు. కన్న మాష్టార్‌ను సన్మానించిన వారిలో లక్ష్యం పత్రిక ఎటర్ మధుబాబు, నిరుద్యోగ ఐక్యవేదిక ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, జై భీమ్ ప్రెసిడెంట్ నీలం బరం, అంబేద్కర్, డేవిడ్ విలియం ఉన్నారు.

దసరా ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరవాసులు దసరా పండుగ సందర్భంగా ఆహ్లాదకర వాతావరణలో కుటుంబ సభ్యులు అందరితో ఆనందంగా గడిపేందుకు దసరా ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు జి.జానకి రామ్ పేర్కొన్నారు. స్థానిక లాడ్జి సెంటర్లోని ఏఎల్ బిఈడీ ప్రాంగణంలో దసరా ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఏఈఎల్‌సి మోడల్ బిషప్ మోస్ట్ రెవరెండ్ పరదేశి బాబు, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. నిర్వాహకులు జానకిరామ్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో లేడీస్ క్లాత్ ఐటమ్స్, హైదరాబాద్ బ్యాంగిల్స్, మట్టి గాజులు, చిన్న పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు, బొమ్మలు, లేడీస్ జ్యూవెలరీ ఐటమ్స్, ప్లాస్టిక్ వస్తువులు, గృహ అలంకరణ వస్తువులు వంటి వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఆహ్లాదాన్ని కలిగించే రంగులరాట్నం, డిస్కో డాన్స్, చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల ఆట వస్తువులు ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ ఎగ్జిబిషన్ నెల రోజుల పాటు గుంటూరు నగర ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-తాడేపల్లి: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆదివారం చిర్రావూరులో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి తాడేపల్లి మండల అమరా సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు చేయాలని వైసిపి ప్రయత్నిస్తుందని అన్నారు. అరెస్టులకు భయపడేది లేదని హెచ్చరించారు. గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. జనసేన పార్టీ చిరావూరు గ్రామ అధ్యక్షులు అంకం కాళీ కృష్ణ, టీడీపీ చిర్రావూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, అడప విజయ్, నల్లబోయిన శ్రీనివాసరావు, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హోదా కోసం విజయరాజు ఆమరణ నిరాహార దీక్ష

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్రానికి రాజధాని కావాలని కోరుతూ నవోదయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లక విజయరాజు గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ శిబిరాన్ని పీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రత్యేక హోదా రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఎస్కే జిలాని, బడుగు, బలహీన వర్గాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రామరాజు, ఈమని చంద్రశేఖర్, ఖాజావలి తదితరులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయం పార్టీ నాయకులు నల్లక భరత్, సీహెచ్ మార్కండేయులు, కవిత, ఎన్.శ్రీను, కె.ఏడుకొండలు, నాగరాజు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరూపమానం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రస్తుత సమాజంలో స్వార్థం పెరిగి ప్రతీ మనిషి నేను నా కుటుంబం బాగుంటే చాలు ప్రపంచం ఎటుపోతే నాకెందుకని అనుకుంటున్న పరిస్థితుల్లో ఎన్నోవిధాలుగా ప్రజలకి సేవలందిస్తున్న అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరుపమానమని జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు(లాలుపురం రాము) అన్నారు. ఆదివారం ట్రస్ట్ చైర్మన్ చెన్నా పోతురాజు, కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద బీదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ ఆత్మీయ సేవా రథాన్ని నగర డిప్యూటీ మేయర్ సజీలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాతంశెట్టి రాము మాట్లాడుతూ ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న గో సేవ, పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయటం వంటి సేవా కార్యక్రమాల స్ఫూర్తితో తాము కూడా తమ వంతు బాధ్యతగా ఆర్థికంగా కూడా ట్రస్ట్‌కు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎంతో ప్రతిభ ఉండి చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వటం ఎంతో ముదావహం అని కొనియాడారు. డిప్యూటీ మేయర్ సజీల మాట్లాడుతూ ఆర్థికంగా చితికిన వారికి నిత్యావసర సరుకులు అందించటం, అనాథ శవాల అంతిమ సంస్కారాలను నిర్వహించటం వంటి సేవలందిస్తున్న అమ్మ నాన్న ఛారిటబుల్ ట్రస్ట్ సేవల్లో తమని కూడా భాగస్వాముల్ని చేయటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. సేవాభావం కలిగిన మనుషుల్ని ఒకచోట చేర్చి ఈ సమాజానికి తమ వంతు సేవ చేస్తున్న ట్రస్ట్ సభ్యులకు సజీల ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ డీజీయం ఫణీంద్ర కుమార్, ఏజీయం ఎంప్లాయిస్ స్టేట్ జనరల్ సెక్రటరీ కె.బాలాజీ, చీఫ్ మేనేజర్ కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కృపమ్మ కుటుంబానికి నారా లోకేష్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆశ వర్కర్ రేపూడి కృపమ్మ కుటుంబానికి నారా లోకేష్ రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఆశ వర్కర్ కృపమ్మ కుటుంబాన్ని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, రాష్ట్ర మహిళ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, పలువురు నియోజకవర్గ మహిళలు టీడీపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ పంపించిన రూ.2 లక్షలను కృపమ్మ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ టీడీపీ, ఏఐటీయూసీ, సీఐటీయూ రెండు రోజుల నిరసనతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు. ఆశ వర్కర్లు దేవుళ్ళతో సమానమని ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకపోయిన అధిక పనిఒత్తిడి కారణంగానే కృపమ్మ మృతి చెందారని అన్నారు. నారా లోకేష్ బాధలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటున్నారని తెలిపారు. సరైన ట్రైనింగ్ ఇవ్వకుండా ఆశ వర్కర్లను ఒత్తిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాసుపత్రులను గంజాయి కేంద్రాలుగా మార్చేశారని, అరకొర జీతాలు ఇస్తూ ఆశ వర్కర్లకు నవరత్నాలు ఆపేశారని అన్నారు. ఆరోగ్య సురక్ష పేరుతో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న బీపీ, షుగర్ మందులే ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, అన్నెం కుసుమ, యలమంచిలి పద్మ, ఈశ్వరీ, జి.నాగేశ్వరరావు, బుదాల రవికుమార్, ఎస్కే అమీర్, సింహాచలం, దర్శి హరికృష్ణ, కొయ్యగోర మహాలక్ష్మి, ఈశ్వరి, కళ్యాణి, సిహెచ్ పుష్పలత, భాగ్యలక్ష్మి, మాలిక, అంగన్‌వాడీ నాయకురాలు జోజమ్మ, సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక పఠనం వలన పరిజ్ఞానం పెరుగుతుందని ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో 'చదువు అంటే మాకిష్టం' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని, పుస్తక పఠనం వల్ల మేధాశక్తి పెరుగుతుందని, విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ నీతి కథలు, కథనాలు, నీతి పద్యాలు, వంటి పుస్తకాలు చదవడం వలన విద్యార్థులలో నైతిక విలువలు పెరుగుతాయని తెలిపారు. గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని మాట్లాడుతూ చదువు అంటే మాకిష్టం కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిని, ఎస్టీయూ నాయకులు గేరా మోహనరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు, కొలగాని మంజుల, కె.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని ప్రార్థనలు

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడిపై మోపిన నిందలు తొలగి నిర్దోషిగా బయటకు రావాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని కోరుతూ మంగళగిరి పట్టణం బైపాస్ రోడ్డులోని బేతస్థ ప్రార్థన మందిరంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవజనులు పాస్టర్ ఎస్.విజయ రాజు, ఎన్.సుహాసిని, నవీన్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల బాగు కోసం నిరంతరం శ్రమించిన చంద్రబాబును కక్షపూరితంగా అరెస్టు చేయించారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలు, మతలకు సమన్యాయం చేశారన్నారు. ఈ ప్రార్థనలలో మందిర సంఘస్తులు గోవాడ వెంకటలక్ష్మి, సింగన్న, జోసెఫ్, విజయ కుమారి, ప్రసన్న, మేరీ సుసన్న, భూషణం, కమల, రాజేష్, దేవమణి, ప్రిస్కిల్లా, నాగమణి, ఏసుబాబు, దీవినమ్మ, రుతు, రమాదేవి, సలోమి, పద్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ తట్టుకోలేక అక్రమ కేసులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అక్రమ కేసులు బనాయించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) ఆరోపించారు. కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో 25వ డివిజన్ అధ్యక్షుడు గాలం వెంకటేశ్వర్లు నేతృత్వంలో శ్రీలక్ష్మి నగర్ మెయిన్ రోడ్డులో ఆదివారం రిలే నిరాహారదీక్షలు జరిగాయి. జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జగనమోహన్ రెడ్డి పదవి చేపట్టిన మొదటి రోజు నుంచే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. జగన్ లాంటి క్రిమినల్ మైండ్ ఉన్న వ్యక్తి ప్రపంచంలోనే ఏవరు లేరని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఒడించేందుకు ప్రజలు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నవ సుబ్బారావు, ఏ.యస్ రామకృష్ణ, సుఖవాసి శ్రీనివాసరావు, కనకాచారి, గాలం వెంకటేశ్వర్లు, కసుకుర్తి హనుమంతరావు, జాన్ సైదా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఇద్దరు పేద చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. అసోసియేషన్ అధ్యక్షులు అవ్వారు సత్య కృపాల్ డాంగే, ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, కోశాధికారి బట్టు నారాయణరావు, ఉపాధ్యక్షులు గంజి రవీంద్రనాథ్, కార్యవర్గ సభ్యురాలు గోలి కస్తూరి సహాయం అందించారు. కీర్తిశేషులు ప్రగడ ఆది సుదర్శన సుందర్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రగడ అజయ్ రూ.10 వేలు ఒక విద్యార్థికి అందించగా.. కొందరు దాతల సహకారంతో ఫామ్ డి ఐదవ సంవత్సరం చదువుతున్న కోదాటి ఈశ్వర కుమార్‌కు రూ.15 వేలు, బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న తుమ్మ బాలాజీకి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ పేద చేనేత కుటుంబాలలోని విద్యార్థులకు, పేద చేనేత కార్మికులకు గత 13 సంవత్సరాలకు పైగా రాష్ట్రవ్యాప్తంగా రూ.3 కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించిందని భవిష్యత్తులో కూడా ఈ రకమైనటువంటి సేవలు అందిస్తుందని అన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం

విశాలాంధ్ర-తాడేపల్లి: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆదివారం తాడేపల్లిలోని ఫార్చ్యూన్ హోటల్ జరిగింది. ఈ కార్యక్రమానికి 26 జిల్లాల నుంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి 7 అంశాలను ఎజెండాగా ప్రవేశపెట్టామని అన్నారు. ఇటీవల పార్లమెంట్లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లులో 33శాతం వాటాలో ఓబీసీ మహిళలకు వాటా ఎంత, ఓబిసి మహిళా వాటా చేర్చక పోవటాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయటం, జిల్లా మండల గ్రామస్థాయిలో పటిష్టమైన సంఘ నిర్మాణం చేయడం, ఇటీవల జరుగుతున్న దాడులను ఖండిస్తూ బీసీల సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు. బీసీ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేయడం, 26 జిల్లాలలో చైతన్యాన్ని పెంపొందించడానికి బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించవలసిన పాత్రను గురించి చర్చించినట్లు తెలిపారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించాలని, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడంపై అంశాలను కమిటీ సమావేశంలో చర్చించి ఆ తీర్మానాలను ఆమోదించడానికి బీసీలందరూ కలిసి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, సెక్రటరీ అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాంద్రు కమల, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర కమిటీ మంగళగిరి నియోజకవర్గ పట్టణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలి

విశాలాంధ్ర-అమరావతి : రూ.149 కోట్లతో చేపట్టిన అమరావతి-బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను ఆదేశించారు. అమరావతి మండలం లోని జూపూడిలో జరుగుతున్న రోడ్డు పనులను ఆదివారం పరిశీలించారు. జూపూడి, మునుగోడు, ఊటుకూరు తదితర గ్రామాల్లో ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వేయిస్తున్నామని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. నాణ్యతలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని.. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబుకి తోడుగా యువత దీక్ష

విశాలాంధ్ర-సత్తెనపల్లి : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడును అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని ఖండిస్తూ పార్టీ పిలుపు మేరకు కన్నా క్యాంప్ ఆఫీసులో నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 26వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులు రాజకీయ లబ్ధి కోసమేనని అన్నారు. కోర్టులో బాబు నిర్దోషిగా వస్తారన్నారు. బాబు విడుదలయ్యే వరకు తమ దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి చెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంగిరెడ్డి మస్తాన్(60) అనే రైతు తన పంట పొలంలోని బోరుబావిలో మరమ్మతులు చూపించేందుకు హైడ్రాలిక్ మిషన్‌ను పిలిపించారు. అనంతరం తిరిగి వెళ్తున్న ట్రాక్టర్ సాంకేతిక లోపంతో నిలిచిపోవటంతో ట్రాక్టర్‌ని నెట్టేందుకు మస్తాన్ తోటి రైతు కొండా వెంకయ్య(30)ను పిలవడంతో ఇద్దరు కలిసి ట్రాక్టరును నెడుతున్న క్రమంలో ట్రాక్టర్‌కు అమర్చి ఉన్న బోరు హైడ్రాలిక్ పొలంలోని హైటెక్షన్ వైర్లకు తగిలింది. దీంతో ట్రాక్టర్ మొత్తం విద్యుత్ షాక్‌కు గురికావడంతో ఇద్దరు రైతులు అక్కడికక్కడే మృతి చెందగా ట్రాక్టర్ డ్రైవర్ పక్కకు దూకడంతో స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకోవడం జరిగింది. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పట్టణ సీఐ ఆంజనేయులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

పాదయాత్రకు టీడీపీ నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర-శావల్యాపురం : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ పాదయాత్ర చేస్తున్న చింతల ఆదినారాయణకు మండల నాయకులు ఆదివారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సంఘీభావం తెలిపారు. నంద్యాల జిల్లా కొండాపురం మండలం చిన్నదేవళాపురం గ్రామానికి చెందిన ఆదినారాయణ తన గ్రామం నుంచి రాజమండ్రి వరకు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతో నేను అంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న ఆదినారాయణకు గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లమాటి వెంకటేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లమాటి వెంకటేష్ మాట్లాడుతూ ఆదినారాయణ రాజమండ్రి చేరుకునేంతవరకు పార్టీ అండగా ఉంటుందని, అలాగే ఆయనకు రక్షణ కూడా కల్పిస్తుందని తెలిపారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేసే వరకు నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. టీడీపీ నాయకులు చెరుకూరి బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, చెరుకూరి చౌదరి, పాలడుగు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పట్టణ యాదవ సంఘ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట : యాదవ సంఘ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికను నిర్వహించారు. పట్టణ యాదవ సంఘ అధ్యక్షులుగా మశిముక్కల శ్రీనివాసరావు యాదవ్, సెక్రెటరీగా గోపిదేసి వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులుగా యలగాల రామాంజనేయులుయాదవ్, జాయింట్ సెక్రటగా తాడిబోయిన శ్రీనివాసరావు యాదవ్, ట్రెజరీగా గోపిదేశి గంగాధర్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా 11 మందిని ఎన్నుకున్నారు. సంఘ గౌరవాధ్యక్షులుగా గోరంట్ల నారాయణ యాదవ్, గాలం కోటేశ్వరరావు యాదవ్, పోటు శ్రీనివాసరావు యాదవ్‌లను నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రాత్రి పట్టణంలోని సింగు కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే ఈ కమిటీ ప్రమాణ స్వీకారం గంగమ్మతల్లి గుడి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.

అమ్మవారిని దర్శించుకున్న అఘోరాలు

విశాలాంధ్ర-దుర్గి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని ఆదివారం కాశీకి చెందిన అఘోరాలు వచ్చి దర్శించుకున్నారు.

వ్యక్తి దారుణ హత్య

విశాలాంధ్ర-కారంపూడి: వివాహేతర సంబంధం కార ణంగా వినుకొండ రోడ్డు లోని యానాది కాలనీలో ఒక వ్యక్తి దారుణంగా హత్యచేయబడ్డ సంఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం బొల్లపల్లి మండలం జయంతి రామపురం గ్రామానికి చెందిన మిరియాల శ్రీనివాసరావు (45) యానాది కాల నీలో ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. శనివారం అర్ధరాత్రి ఆ మహిళను కలవటానికి శ్రీనివాసరావు ఆమె ఇంటికి వెళ్లగా మహిళ చిన్న కుమారుడైన నాగుల్ మీరా దాడి చేసి కర్రతో చేతులతో కొట్టి గొంతు నులిమి హత్యచేసాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చంద్రబాబుకు ప్రజా మద్దతు వెల్లువెత్తుతోంది'

విశాలాంధ్ర-చిలకలూరిపేట : సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏ రోజు చంద్రబాబుకు అవినీతి మరక అంటలేదని.. ఆయనకి మరక అంటించడం జగన్ తరం కూడా కాదని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. 26 రోజులుగా సాగుతున్న అలుపెరగని ఉద్యమాలే చంద్రబాబు అంటే ఏమిటో చెబుతున్నాయని అని వ్యాఖ్యానించారు. నైపుణ్యాభివృద్ధి కేసు పేరుతో చంద్రబాబుపై బురదజల్లడానికి జగన్ ముఠా ఎంత అబద్ధాల దాడి చేస్తున్నా ఈ రోజు రాష్ట్రంలో నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరని ప్రత్తిపాటి వెల్లడించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు, తన చేతగాని తనాన్ని అక్రమ కేసులు, అరెస్టులతో హీరోయిజంగా చూపించుకోవడానికి సీఎం జగన్ పడరాని పాట్లు పడుతున్నారని ఎద్దేవాచేశారు. కోట్లాది మంది యువత భవితను దృష్టిలో పెట్టుకుని ప్రారంభించిన ఒక మహత్తర ప్రాజెక్టును ఇలా కక్షసాధింపులకు వాడుకోవడమే అతిపెద్ద దుర్మార్గం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్ మద్దతు ప్రకటనతో సగం మంది నోళ్లు మూతపడ్డాయని.. చంద్రబాబు అరెస్టు తర్వాత మిగిలిన నాయకుల నోళ్లు కూడా పెగలడం లేదన్నారు. టీడీపీ, జనసేన కలయికతో ఏకపక్ష ఎన్నికలు జరగబోతున్నాయని అభిప్రాయపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ.. ఆయనకు మద్దతు తెలుపుతూ చిలకలూరిపేటలో టీడీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 26వ రోజు కొనసాగాయి. ఆదివారం ఐటీడీపీ కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి, అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. టీడీపీ దీక్షలకు జనసేన నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. దీక్షలో సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు పెంటేల బాలాజీ, తోట రామాంజనేయులు, సుమలత, అమరేశ్వరీ, తోటకురి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మకద్రోహి సీఎం జగన్: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి చంద్రబాబు నాయుడు లక్షలాది మందిని ఆదుకుంటే, నిధులు ఇవ్వకుండా మోసం చేసిన నమ్మకద్రోహి జగన్ రెడ్డి అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో మేము సైతం ఈరోజు బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జరపాల గోవిందు నాయక్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలు ప్రారంభించిన జీవీ మాట్లాడుతూ పేరుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలకు సీఎం జగన్ రెడ్డి తీరని అన్యాయం చేశారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన ఆర్థిక నేరస్థుడు అని విమర్శించారు. వివిధ కేసుల్లో ముద్దాయి జగన్ రెడ్డి 16 నెలలు జైల్లో ఉండి ఆ అవినీతి మరకలు అంటించేందుకు రాష్ట్రంలో ప్రతిపక్షంపై రాజకీయ కక్ష సాధిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎటువంటి అవినీతి మచ్చలేని చంద్రబాబు నాయుడుపై స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును రాష్ట్రం తో పాటు దేశంలోని వివిధ పార్టీల నేతలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఉన్న తెలుగువారు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. అరాచక పాలనను ఇంటికి సాగనంపి రాష్ట్ర భవిష్యత్తుకై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి పొత్తుతో భాగస్వామ్యమై ముందుకు నడవడం ఎంతో అభినందనీయమన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని వందల కోట్ల అవినీతి సొమ్మును దోచుకున్నాడని అన్నారు. ఎమ్మెల్యే దోపిడీని ప్రశ్నించిన వారిని తలలు తీస్తానని చేసిన ప్రకటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి తాటాకు చప్పులకు టిడిపి శ్రేణులు బెదిరేది లేదని మీ అవినీతి అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజాక్షేత్రంలో మీకు సమాధానం చెబుతామన్నారు. ఇటువంటి అవినీతి అక్రమార్కులను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బొల్లాపల్లి మండలం పార్టీ ప్రెసిడెంట్ జరపాల గోవిందు నాయక్,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు టిడిపి నేతలు, బారెడ్డి వేంకటేశ్వర రెడ్డి, పెసల వెంకట నారాయణ, దాసరి కోటేశ్వరరావు, హనుమా నాయక్, రావూరి నారాయణ, ఆళ్ల మన్నయ్య, అర్లలపుడి శ్రీను, బారెడ్డి శ్రీనివాస రెడ్డి, షేక్ కాశిమ్, గోపాల నాయక్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో వినుకొండ అర్బన్ స్కూల్స్ కబడ్డీ పోటీలకు సంబంధించిన గోడ పత్రికలను స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆవిష్కరించినట్లు డైరెక్టర్ ముప్పాళ్ళ చంద్ర తెలిపారు ఈ కబడ్డీ పోటీలు సిద్ధార్థ నగర్‌లోని పాఠశాల ఆవరణ నందు ఈనెల 9,10 తేదీల్లో నిర్వహిస్తారని తెలిపారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం 11వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంటకు జాషువా కళా ప్రాంగణమునందు కలెక్టర్ లోతేటి శివశంకర్, శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా ఇస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బీవి నాగేశ్వరరావు 19వ వార్డు కౌన్సిలర్ ఎంఎస్ కే భాష ఉపాధ్యాయులు ఎస్ రాజా చౌదరి సెల్వరాజ్ గద్దె రామకోటేశ్వరరావు ఎస్.కె ఫయాజ్ మరియు సాయిరాం పాఠశాల బోధన బోధన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల సంక్షేమమే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-మాచర్ల: దళితుల సంక్షేమానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న చర్చి అదనపు గదుల నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఎస్సీలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు సీఎం జగన్ కృషి మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద శ్రీనివాస రావు, వైస్ ఎంపీపీ పోతిరెడ్డి కోతటిరెడ్డి, సర్పంచ్ ఓరుగంటి చిన్నా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ క్రీడా ప్రాంగణంలో గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 19, అండర్ 17 బాక్సింగ్ బాస్కెట్ బాల్‌ల జిల్లా జట్ల ఎంపిక నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఉమ్మడి జిల్లా కార్యదర్శులు జి కోటేశ్వరి ప్రజాపరెడ్డి, పల్నాడు జిల్లా కార్యదర్శి కోటేశ్వరావు పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. పోటీలను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ గోవింద్రాజు ఏఎంజీ ఇండియా "ఇంటర్ నేషల్ డైరెక్టర్ డా.అరుణ్ కుమార్ కంటీ మహంతి ప్రారంభించారు. ఈ ఎంపికలో అండర్-14,17 బాస్కెట్ బాల్‌కు బాలుర, బాలికల జట్లను ఎంపిక చేశారు. అండర్ 17బాస్కెట్ బాల్ బాలురు, అండర్ 19 బాస్కెట్‌బాల్ బాలురు, అండర్-14,17,19 బాలుర బాక్సింగ్‌కు, అండర్ -17,19 బాలికల బాక్సింగ్ క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ సీఈవో మాసిల్లా మణి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృపాదానం, ఎఎంజి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కృపా, వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్ సుధాకర్ , సీనియర్ ఉపాధ్యాయులు కాసింబుడే, వెంకటేశ్వరరావు, ఏఎంజి పి.రాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జయరాజుకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-వినుకొండ: అనారోగ్యం కారణంగా పట్టణంలోని ఓ వైద్యశాల నందు చికిత్స పొందుతున్న వినుకొండ పట్టణ 14వ వార్డు కౌన్సిలర్ మురికిపుడి జయరాజును ఆదివారం వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

అంబటి వ్యాఖ్యలు అప్రజాస్వామికం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పత్రికా సమావేశంలో పాత్రికేయులు అడిగన ప్రశ్నలకు మీది ఏ పత్రిక మీరు అదా ఇదా రాసుకోండి మీ ఇష్టమొచ్చినట్లు అని విరుచుకు పడడం అసహనం వ్యక్తం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ విమర్శించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడుతూ పరిణీతి చెందిన నాయకులుగా చెప్పుకునే అంబటికి పత్రికా వ్యవస్థపై ఇంత గౌరవమా అని ప్రశ్నించారు. శాఖపై పట్టుకోల్పోయిన మంత్రి పరిహాసం పాలై పరాజయం పొందే రోజులు దగ్గరబడ్డాయన్నారు. నిరుద్యోగం విలయతాండవం రైతుల ఇక్కట్లు, అభివృద్ధి అటకెక్కి రాష్ట్రం అధోగతిపాలు చేసింది కాక రాజ్యాంగ వ్యవస్థలపట్ల అప్రజాస్వామికంగా వ్యవహరించడం వైస్సార్ పార్టీ సంస్కృతి సంప్రదాయమని లీగల్ సెల్ నేతలు విమర్శించారు. స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించడంలోఆ పార్టీ బ్రిటిష్ వారిని మించిపోయిందన్నారు. సమావేశంలో లీగల్ అధ్యక్షులు మద్ది వెంకట చలపతిరావు, సభ్యులు అనుమోలు జయరాం, షేక్ జానీ ఖాజావాలి, గుంటూరు వసంతరావు, దివ్వెల శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు తదితరులున్నారు.

టీడీపీ నేతల జలదీక్ష

విశాలాంధ్ర-విజయపురిసౌత్: టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ నేతలు నాగార్జున సాగర్ విజయపురిసౌత్ లోని దేశాలమ్మ పుష్కర ఘాట్ వద్ద కృష్ణా నదిలో ఆదివారం జల దీక్ష చేపట్టారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసులు బనాయించి జైలు కు పంపించారన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో నేరేటి వీరస్వామి, పంగులూరి అంజయ్య, గుండాల శ్రీను, బొల్లా వెంకటేశ్వర్లు, చౌదరి, బాబుఖాన్, రామసింగ్, అడెపు కోటయ్య, మైలపల్లి అప్పలరాజు, జానకి రామయ్య, తుపాకుల చిన రత్తయ్య, నాగేశ్వరరావు, దనుంజయరావు, నర్సింహులు, పవన్,రాంచంద్, శివారెడ్డి, వజ్రంనాయక్, గోళ్ళసురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ దీక్ష

విశాలాంధ్ర-పెదకూరపాడు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ రైతు కన్వీనర్ భాష్యం ఆంజనేయులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం నుంచి నిరాహార దీక్ష చేపట్టారు. నియమ నిబద్ధతకు మారుపేరు చంద్రబాబు నాయుడు ఆంజనేయులు అన్నారు కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడిని ప్రోత్సహించే మహానేత చంద్రబాబు నాయుడుని అన్నారు. ఒక మంచి వ్యక్తి అనవసరంగా అక్రమంగా తప్పుడు సాక్ష్యాలతో అరెస్టు చేసి జైల్లో పెట్టారని మా నాయకుడు విడుదల అయ్యేవరకు ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని టిడిపి ముఖ్య నేతలు మహిళా కార్యకర్తలు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ దాసు , రామయ్య, వెల్లలచెరువు సురేష్, కంచర్ల సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు నిరుపమానం

విశాలాంధ్ర-వినుకొండ: కె.జి.ఎల్ కల్యాణ మండపంలో ఆదివారం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉభయ తెలుగు రాష్ట్రాల సమావేశం వినుకొండ వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిక్షన్ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ నుండి వచ్చిన కె.సి.జి.ఎఫ్ ఆగిరి వెంకటేష్ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ వినుకొండ వాసవి క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం వినుకొండ వాసవి క్లబ్స్ డిస్ట్రిక్ గవర్నర్‌గా కజ్జాయం విజయలక్ష్మి సుబ్బారావు బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు చేసిన సేవలను గుర్తిస్తూ అభినందించారు. కార్యక్రమంలో తొలుత జాతీయ జెండా ప్రదర్శన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ క్రీడా పోటీలు గెలుపొందిన క్రీడాకారులకు మెమోటోలు అందజేశారు, మరియు 450 మంది వాసవి సభ్యులను దుశ్శాలవులతో షీల్డ్ తో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వాసవి వారు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు గతంలో శివశక్తి ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాల్లో ఎంతో సేవలు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి గుడిపాటి రమేష్ బాబు, పొట్టి హనుమంతరావు, కొత్తూరి శ్రీనివాసరావు, కొత్త మాసు, సుజాత, లక్ష్మి, గుడిమెట్ల సత్యనారాయణ, జవ్వాజి, సువర్ణ, లక్ష్మి, పాల్గొన్నారు.

బుజ్జిబాబుకు సన్మానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జన విజ్ఞాన వేదిక ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన సీనియర్ పాత్రికేయులు దార్ల బుచ్చిబాబుకు పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మిత్ర సర్వీస్ సొసైటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో సుమారు 22 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థులకు కథల పుస్తకాలు ప్రచురించి అందించడమే కాకుండా పలు దినపత్రికల్లో ఈ తరం యువతకు కనువిప్పు కలిగించడం కోసం వ్యాసాలు రాస్తున్న బుచ్చిబాబుకు సన్మానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తామన్నారు. అదేవిధంగా వారికి ఇటీవల కాలంలో డాక్టరేట్ రావడం జరిగిందని, ఇది నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం అన్నారు. దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ గత రెండు మూడు, సంవత్సరాల నుంచి జన విజ్ఞాన వేదికల పనిచేస్తున్నానని, నేను ప్రచురించిన పుస్తకాలే నాకు ఆదర్శాలని, జన విజ్ఞాన వేదిక వారు రాష్ట్ర ప్రచురణల విభాగ కన్వీనర్‌గా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ నాగేశ్వరరావు, కోశాధికారి గుంజి బాలసుబ్రమణ్యం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షులు మాదాసు పృథ్వీ సాయి, నాయకులు వెంకట బుల్లోడు, చొప్ప వీరు, మాదాసు తేజ, దేవర డేవిడ్, కె.వాగ్యా నాయక్, చుండూరి ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాష్ట్రంలో ఆగస్టు నెల ఒకటో తేదీ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి టేక్ హోమ్ రేషన్ పద్ధతిని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇంతకు ముందు వైఎస్సార్ సంపూర్ణ పోషణ యాప్, పోషణ ట్రాకర్ ఈ రెండు ఆప్‌లలో పనిచేస్తున్నప్పటికీ ఆగస్టు నెల నుంచి(ఎఫ్ఆర్ఎస్) ఫేస్ రికగ్నిషన్ ఆప్ కొత్తగా తెచ్చిపెట్టి అందులో అనేక సమస్యలు ఉన్నప్పటికీ నేటికీ రెండు నెలలు పూర్తి అయిన ఆ సమస్యలు పరిష్కరించలేదని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏరియా కన్వీనర్ కంబాల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 25వ తేదీన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ మినీ వర్కర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని విజయవాడ వస్తున్న సందర్భంలో రాష్ట్రం నలుమూలల నుంచి ఉన్నటువంటి అంగన్‌వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్‌ను ఎక్కడివారిని అక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం జరిగిందన్నారు. పోలీస్ అనుమతి అడిగినప్పటికీ పోలీస్ పర్మిషన్ ఇవ్వకపోగా మహిళలను చూడకుండా అందరిని అరెస్టు చేసి విజయవాడ నగరం అంతా వివిధ రకాల ఏరియాలోని పోలీస్ స్టేషన్‌లో ధర్నా చేస్తున్న వర్కర్స్‌ను ఉంచడం జరిగిందన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎలక్షన్ కంటే ముందు అంగన్‌వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్‌కు జీతాల పెంపుకు ఇచ్చిన వాగ్దానం అమలుకు నోచుకోలేదన్నారు. నేటి వరకు రెండు సంవత్సరాల నుంచి అనేక పర్యాయములు సంబంధిత అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని పెడచెవిన పెట్టారన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే బియ్యం, పప్పు, ఆయిల్, వైఎస్సార్ కిట్లు, పాలు, బాలామృతము, గుడ్లు నాణ్యమైన సరుకులు ప్రతి నెల ఐదో తేదీలోపు చేర్చి పనిచేయమంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇన్ టైంలో పనిచేయడానికి మేమంతా సిద్ధమేనని వర్కర్స్ తెలియజేస్తున్నారన్నారు. వెంటనే తెలంగాణ మాదిరిగా వేతనాలు పెంచి మిగతా సమస్యలు పరిష్కరించాలని, ఈ నెల 9వ తేదీ సంబంధిత శాఖ కమిషనర్ చర్చలకు పిలిచారని ఆ చర్చలలో మూడు సంఘాలకు సంబంధించిన నాయకత్వం పాల్గొని చర్చిస్తారని అంతవరకు(ఎఫ్ఆర్ఎస్) ఆప్‌లో పనిచేయడానికి రాష్ట్రంలో ఉన్నటువంటి డీపీఓలు సూపర్‌వైజర్లు వర్కర్స్‌ను ఒత్తిడి చేయవద్దని కంబాల శ్రీనివాస్ అన్నారు.

పది విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ

విశాలాంధ్ర- శావల్యాపురం : మనం రాసే ప్రతి అక్షరం చూసిన ప్రతి వ్యక్తి మదిలో పది కాలాలపాటు చెదరని ముద్ర వేయాలంటే అది అందమైన చేతిరాతతోనే సాధ్యం అని పీఎంసీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అందమైన చేతి రాతపై ప్రముఖ చేతిరాత నిపుణుడు మండే శ్రీనివాసరావు సారథ్యంలో శిక్షణ తరగతులను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతిరాత నిపుణుడు మండే శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్, సెల్ ఫోన్ ప్రాముఖ్యత పెరిగి చేతి రాతకు కొంత వరకు లోపం ఏర్పడిందని, కానీ నేటికీ చేతి రాతకు ప్రాధాన్యత ఏమాత్రం ఆదరణ తగ్గిపోలేదని అన్నారు. గతంలో సమాధానం పత్రాలు గీతలు ఉండేవి, ప్రస్తుతం అన్ని పరీక్షలకూ ఎటువంటి గీతలు లేని తెల్ల కాగితాలను ఉపయోగిస్తున్నారని, విద్యార్థులు చేతిరాత అలవాటు చేసుకోవం చాలా ముఖ్యం అని తెలిపారు. మనం రాసే ప్రతి అక్షరం దిద్దే వారికి ఇట్టే అర్థమవుతే ఎక్కువ మార్కులు వేసే వీలుంటుందని, మంచి చేతిరాత ఉంటే విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఓబూరి మల్లికార్జున్‌రావు రూ.3500, కుందుర్తి అశోక్ కుమార్ రూ.5000, నాదెండ్ల వెంకట్రావు రూ.2000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిని వివేకానంద పూర్వ విద్యార్థుల సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు మెటీరియల్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను దాతల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంద్రపాటి చలపతిరావు, గట్టుపల్లి చిన వీరాస్వామి, పొత్తూరి వెంకట పూర్ణ చంద్ర రావు, జ్యోతి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఒకే రాజధాని అమరావతిపై స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రాకు అమరావతి ఒక్కటే రాజధాని అనే విషయాన్ని స్పష్టంగా తేల్చాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లోక్ సత్తా ఉద్యమ నాయకులు బందారు రామ్మోహనరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెనాలి వచ్చిన రామ్మోహనరావు బృందావనం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై పలు విమర్శలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీల అమలు పట్ల గత తొమ్మిదేళ్లుగా అన్యాయం చేస్తుందని ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని పట్ల కేంద్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులలో అమరావతి రాజధాని గురించి పరస్పరం విభిన్న వాదనలు వినిపిస్తూ ఏపీ ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. పైకి మాత్రం రాష్ట్రంలో మూడు రాజధానులు వద్దు ఒకే రాజధాని ముద్దు అని చిలుక పలుకులు పలుకుతుందని విమర్శించారు. ఈ వైనం చూస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ లాగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. గత తొమ్మిదేళ్లుగా కడప ఉక్కు కర్మాగారం ఊసే లేదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం డీపీఆర్ ఆమోదించి ఆర్థిక అంచనాలు పెంచే విషయంలో కూడా మీనమేషాలు లెక్కబెడుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు వస్తున్నందున అక్కడ ఓటర్లపై కపట ప్రేమ చూపిస్తూ గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రజల ఓటు బ్యాంకును కొల్లగొట్టే ఆలోచన చేస్తుందని అన్నారు. మహిళా బిల్లు ఆమోదం సంతకం లేని చెక్కు లాంటిదన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే మూడు దశాబ్దాల చిరకాల వాంఛ నెరవేర్చినట్లు పైకి కనిపిస్తూనే అవి అమలు కావాలంటే మరో రెండు దశాబ్దాలు పట్టేటట్లు మహిళా రిజర్వేషన్లు బిల్లు చట్టంలో పదజాలంలో మెలికలు తిప్పి చట్టాన్ని ఆమోదించడం చూస్తే మహిళా లోకానికి అరచేతిలో స్వర్గం-మోచేతికి బెల్లం అంటించడం లాంటిదని తేటతెల్లం చేశారన్నారు. 2026 వరకు చట్టసభల నియోజకవర్గాల పునర్విభజన చేయకూడదనే విషయాన్ని ముందు పెట్టి ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణం అమలు కాకుండా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజంగానే నియోజకవర్గాల పునర్విభజన చట్టం అడ్డం వస్తే జమ్మూ కాశ్మీర్లో ఏ రకంగా నియోజకవర్గాలను పునర్విభజన చేశారని ప్రశ్నించారు. మనసుంటే మార్గం ఉంటుందని ఇప్పటికైనా రిజర్వేషన్ల బిల్లులో ఈ మెలికలు తీసివేసి 2024 ఎన్నికలలో కూడా అమలు చేయడానికి అవకాశం ఉందని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండి చట్టం చేయడానికి మద్దతు ఇచ్చాయి కనుక ఎప్పుడో దశాబ్దం తర్వాత మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చే బదులు ప్రస్తుతం ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో ఉన్న రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ సవరించి రాజకీయ పార్టీలే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అవసరమైన చిన్న మార్పు చేస్తే సరిపోతుందని ఆయన సూచించారు. ఇప్పటికైనా వచ్చే పార్లమెంటు ఎన్నికలలోగా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీలను అన్నిటిని తీర్చే విధంగా త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో లోక్ సత్తా రాష్ట్ర సభ్యులు శరత్ చంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి. నెం: 41/23

బిట్విన్:-
షేక్ రహీమున్ - పిటీషనర్
మరియు
1) కొమ్మారెడ్డి విజయలక్ష్మి
2) జూలకంటి వెంకటరావమ్మ
3) కుందూరు అనసూయ
4) పల్లె పద్మ
5) షేక్ సైదాబి
6) దేవళ్ళ సుజాత
7) గాడిపత్తి శ్రీదేవి
8) మంజుల పద్మ
9) సాదనాల వెంకటేశ్వర్లు
10) ది అఫిషియల్ రిసీవర్ గుంటూరు
- రెస్పాండెంట్స్

పై నెంబరు గల ఐ.పి.పిటీషన్లో శ్రీ కోర్టువారు రెస్పాండెంట్స్ నోటీసులు ఆర్డరు వేసియున్నారు. సదరు వాయిదా తేది: 10-10-2023 అయివుంది. వాయిదా రోజు ఉదయం గం॥ 10-30ని॥ స్వయంగాగాని లేక లాయరుగారి ద్వారాగాని కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోమని ఉన్నది. లేని ఎడల పరోక్షంగా తీర్మానించబడును.

కావూరి రామకృష్ణ
పిటీషనర్ తరుపు న్యాయవాది, గురజాల.
సెల్: 9849144606

ఎస్పీ వకుల్ జిందాల్‌కు అభినందనలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కు నేషనల్ పోలీసు అవార్డు వచ్చిన సందర్భంగా సామాజిక కార్యకర్త తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక డిఎస్పీ కార్యాలయంలో కేకు కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. జీవితంలో మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సోమశేఖర్, ఎస్సైలు జనార్ధన్, సురేష్, బాషా, సిబ్బంది, దుడ్డు మార్క్ తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో జీవించాలి

విశాలాంధ్ర-పర్చూరు: సమాజంలో సత్ప్రవర్తనతో జీవించా లని ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో శాంతిభద్రలకు విఘాతం కలుగకుండ కుటుంబాలతో జీవించాలని అవగాహన కలిగించారు. పోలీసువారి ఆదేశాలను పాటించాలని, క్షణికావేశాలకు లోనుకాకుండ జీవించాలని ఎస్సై ప్రసాద్ తెలిపారు.

పుస్తక పఠనంతో జ్ఞానార్జన

విశాలాంధ్ర-పర్చూరు: విద్యార్థులు ప్రతిరోజు పుస్తక పఠనం చేయటం వలన జ్ఞానార్జన సాధించవచ్చునని సామాజిక కార్యకర్త ప్రేమ్‌కుమార్ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలకు హాజరుకావాలని, దానివలన క్రమశిక్షణతో కూడిన జీవితం అలవర్చుకొన వచ్చునని ప్రేమ్‌కుమార్ తెలిపారు. గ్రంథపాలకుడు గుడిపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

రేణుకమ్మ తల్లికి కృష్ణచైతన్య పూజలు

విశాలాంధ్ర-అద్దంకి ; జె.పంగులూరు గ్రామంలో ఉన్న రేణుకమ్మ తల్లి దేవస్థానంను ఆదివారం శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య దర్శించుకొని రేణుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు కృష్ణచైతన్యకు ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో పంగులూరు మండల మాజీ జడ్‌పిటిసి సభ్యులు బాచిన చెంచుప్రసాద్ పాల్గొన్నారు.

బాబు కోసం టీడీపీ జలదీక్ష

విశాలాంధ్ర-అద్దంకి; చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మణికేశ్వరం గ్రామ తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు ఆదివారం గుండ్లకమ్మ నదిలో అర్ధ నగ్నంగా జలదీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాబు కోసం మేము సైతం అంటూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.బాబు ఆరోగ్యంగా ఉండి క్షేమంగా బయటకు రావాలని గంగమ్మ తల్లికి టెంకాయలు కొట్టి ,చీర,జాకెట్ నీటిలో వదిలి ప్రత్యేక పూజలు చేశారు.

విధ్వంస పాలనకు త్వరలోనే చరమగీతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లోని వైకాపా ప్రభు త్వానికి త్వరలోనే చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో, ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళనలు చేస్తున్నారు అని తెలిపారు. 26వ రోజు వేటపాలెం మండల తెదేపా నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. వీరికి తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సంఘీభావం తెలిపారు.

బాధితుడికి తాండ్ర పరామర్శ

విశాలాంధ్ర - కర్లపాలెం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సైనికుల కుటుంబ సభ్యులను మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు సభ్యులతో కలిసి పరామర్శించారు. కర్లపాలెంకు చెందిన సంఘ సభ్యురాలు మైలాపూర్ మాధవిలత కుమారుడు వెంకట ప్రవీణ్‌కుమార్ ఇటీవల నెల్లూరులో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తాండ్ర,సంఘ సభ్యులు ఆదివారం పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున ఎప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి ఇబ్బంది ఉన్నా అసోసియేషన్‌కి తెలియజేస్తే అందరూ మీకు తోడుగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ ఆశోది రామకృష్ణ రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, జెట్టి జోసెఫ్, సిహెచ్. కృష్ణా రావు, డి వెంకటేశ్వర్లు, రుక్మానందరావు తదితర మాజీ సైనికులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎస్సార్ శంకరన్ 13వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి చక్రపాణి మెడల్స్ విద్యార్థినిలకు అందజేశారు. కళాశాలలో బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని ఎన్ నిఖిత, ద్వితీయ సంవత్సరం బిఏ విద్యార్థిని డి.ఇందుమతి శంకరన్ మెడల్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మాల్యాద్రి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విజయోత్సవ సభ

- 150 రోజుల్లో పూరైన గడప గడపకు మన ప్రభుత్వం
- 79,436 గృహాలు స్వయంగా పర్యటన
- రాష్ట్రంలో మూడో స్థానంలో బాపట్ల
- బాపట్లకు రూ.19.04 కోట్ల నిధులు మంజూరు
- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : గడప గడపకు మన ప్రభుత్వం అనే చారిత్రక కార్యక్రమాన్ని సీఎం జగన్ రూపుదిద్ది ప్రజలకు క్షేత్రస్థాయిలో అవసరతలను గుర్తించేందుకు మీ ముందుకు పంపించి అందరి సహకారంతో నియోజకవర్గంలోని 68 సచివాలయాల పరిధిలో ఉన్న ఇళ్లను స్వయంగా కలుసుకుని 150 రోజుల్లో విజయవంతం పూర్తి చేసి రాష్ట్రంలోనే మూడో స్థానం నిలవటం మనందరి విజయంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం విజయోత్స కార్యక్రమం నిర్వహించారు. ఆఖరి రోజు కర్లపాలెంలో ఉదయం పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ర్యాలీగా బాపట్ల మార్కెట్ యార్డు సభా ప్రాంగణంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ నియోజకవర్గాలలోని ప్రతి గడపకి వెళ్లి వారికి నాలుగేళ్ల కాలంలో అందిన సంక్షేమ పథకాలు వివరించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించటం అతి పెద్ద చాలెంజ్ అన్నారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలు వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, అమ్మఒడి, పింఛన్ల పెంపు,పేదలందరికీ ఇళ్ళు, ఫీజు రీయింబర్స్‌మెంట్,వైఎస్సార్ జలయజ్ఞం, సంక్షేమ పథకాలు ప్రభుత్వ అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి, పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలను దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయటంలో వెనుకబడి ఉంటే కుదరదన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో ప్రతీ గడప వద్ద ప్రజలతో మీరు మమేకమైన తీరు నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మండల పట్టణ వివిధ విభాగాల అధికారులు శక్తికి మించి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేశారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 68 సచివాలయాల పరిధిలోని 3 మండలాల్లోని 60 గ్రామ పంచాయితీలు, పట్టణంలోని 34 వార్డులలో ఉన్న 80,249 గృహాలు ఉండగా 150 రోజులలో 79,436 గృహాలను స్వయంగా సందర్శించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 99 శాతం మేర గృహాలకు వెళ్లి ప్రజల నాడి తెలుసుకున్నట్లు తెలిపారు.ప్రజలను ప్రత్యక్షంగా కలిసి అందిన లబ్ధిని వివరిస్తూ మమేకమవటం నా రాజకీయ జీవితంలో ఇదో కొత్త అనుభూతి అని వివరించారు. క్షేత్రస్థాయిలో మరుగున పడిన అనేక సమస్యలను సమోదుచేసి, అత్యంత వేగవంతంగా పారదర్శకంగా సంపూర్ణ జవాబుదారీతనంతో ప్రభుత్వం నుండి రూ.19.04 కోట్ల నిధులను నియోజకవర్గానికి మంజూరు చేయించుకోగలిగామని తెలిపారు. బాపట్ల నియోజకవర్గానికి ఇన్నీ నిధులు ఇచ్చిన సీఎం జగన్‌కు మనమంతం మద్దత్తుగా ఉండాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో రెట్టింపైన ఉత్సాహంతో గతం కంటే ఎక్కుంగా 32 వేల మెజార్టీ తో గెలుపును అందించాలని కోరారు. అంతా మెజార్టీ రాకపోతే మన గెలుపుకు అర్థం ఉండదని తెలిపారు.

కోనాను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : జిల్లా అధ్యక్షుడు మోపిదేవి

రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే కోన రఘుపతిని ఎక్కువ మెజార్టీతో గెలిపించి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వానికి అండగా ఉండాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు. సభలో మోపిదేవి మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గానికి కోన రఘుపతి ఎంతో చేశారని మరింతగా భవిష్యత్తులో జరగాలంటే కోనాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తేనే సాధ్యపడుతుందని కోరారు.

అక్కడ జగన్.. ఇక్కడ కోన రఘుపతి : ఎంపీ నందింగం సురేష్

రాబోవు ఎన్నికల్లో ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, బాపట్ల ఎమ్మెల్యేగా కోన రఘుపతి కుట్రలను పటాపంచలు చేసి గతం కంటే మెండుగా విజయదంఖా మోగిస్తారని తెలిపారు. మీరంతా మన భవిష్యత్తు కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం వైసీపీ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా నియమించిన బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, (ఎర్రయ్య) రూరల్ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, కర్లపాలెం, పిట్టలవానిపాలెం అధ్యక్షులు ఎల్లావుల ఏడుకొండలు, లీలా ప్రసాద్‌లను జిల్లా అధ్యక్షుడు మోపిది దృశాలువాలతో అభినందించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, బాపట్ల మండల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు,కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, పిట్టలవానిపాలెం ఎంపీపీ షేక్ బాజీ, కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మందపాటి పరమానందకుమార్, గొర్రెముచ్చు పుష్పరాజ్యం, జోగి రాజా, ఇనగలూరు మాల్యాద్రి, కత్తి సుందరరావు పాల్గొన్నారు.

జనసైనికుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - చీరాల : జనసేన పవన్ కళ్యాణ్ ఆశయాలమేరకు పని చేయాలని, పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన యువ నాయకులు పసుపులేటి సాయి అన్నారు.ఆదివారం దేశాయిపేట పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగం అధ్యక్షుడు కర్ణ కిరణ్ తేజ,షేక్ హురూమ్ బాషా అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు ఆలా శ్రీధర్ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన పోయి ప్రజాస్వామ్య పాలన రావాలంటే జనసైనికులందరూ కష్టపడి పనిచేయాలన్నారు.ఓటు అనే ఆయుధంతో ప్రతి జనసైనికుడు 2024లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు కృషి చేయాల న్నారు. టీడీపీ చీరాల నియోజకవర్గ బాధ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న కక్షసాధింపు పాలన పోవాలంటే జనసేన టీడీపీ కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఓటరు బాధ్యతా యుతంగా ఓటు వేయాలని,జనసేన టీడీపీ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని పిలు పునిచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగం ఉపాధ్యక్షుడు బూడిద వరహాలరావు,నియోజకవర్గ నాయకులు బాసి పైడయ్యా, ఆర్కే నాయుడు,కారం పూడి పద్మిని, వాయిల సుబ్రహ్మణ్యం, కట్ట వినయ్,వంగవల్లి భాగ్యలక్ష్మి, బూడిద సౌజన్య,కేవీ రాజ్యలక్ష్మి,టీడీపీ పట్టణాధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు షేక్ మోహిద్దీన్, కొండ్రు రత్నబాబు,దగ్గుబాటి వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రేరణ కవితా సంపుటి ఆవిష్కరణ

విశాలాంధ్ర- విజయవాడ కల్చరల్: మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో విల్సన్ రావు కొమ్మవరపు వారి దేవుడు తప్పిపోయాడు పై పీఠికలు, విశ్లేషణలతో కూడిన ప్రేరణ కవితా సంపుటి ఆదివారం సాయంత్రం ఠాగూర్ గ్రంథాలయం హాలులో ప్రముఖ సాహితీవేత్త, సాహితీ విమర్శకులు జి లక్ష్మీ నరసయ్య ఆవిష్కరించారు. ప్రేరణ కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం మల్లెతీగ అధ్యక్షుడు కలిమిశ్రీ పర్యవేక్షించారు. సభకు ముఖ్య అతిథిగా అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ హాజరుకాగా సభాధ్యక్షునిగా ప్రముఖ రచయిత, ఒఎస్‌డి టు ఆంధ్రప్రదేశ్ శాసనసభ చీఫ్ విప్ డాక్టర్ ఎం ప్రభాకర్ వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా విద్యావేత్త, కవి మువ్వా శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు, రచయిత అన్నవరపు బ్రహ్మయ్య, డాక్టర్ జి వి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. గ్రంథ సమీక్ష అరసవిల్లి కృష్ణ చేశారు. రచయిత విల్సన్ రావు స్పందన తెలియజేసి ఆయన ధర్మపత్నికి పుస్తకాన్ని అంకితం ఇచ్చారు. తదుపరి కవి సమ్మేళనం జరిగింది. అనంతరం హాజరైన ప్రేరణ వ్యాసకర్తలకు సత్కారాలు జరిగాయి. రాఘవేంద్ర శేఖర్ తదితరులు నిర్వహణ చేశారు.

110 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనం నందు ఒంగోలు స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్, చైతన్య కార్డియాక్ సెంటర్ ల సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి, గుండె వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. డా.బి నాగ మాధురి, డా.బి ఎం వి కృష్ణ చైతన్యల పర్యవేక్షణలో 110 మంది రోగులను పరీక్షించి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సమస్య ఉన్న వారు ఒంగోలులోని హాస్పిటల్ కి వస్తే ట్రీట్మెంట్ ఫీజ్ లో ముప్పై శాతం రాయితీ యిస్తామని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, జి.వై.ప్రసాద్, డి.వి.సురేష్, యం.వి. రామారావు, వలివేటి మురళీకృష్ణ, డా.బాబూరావు, లక్ష్మి ప్రతాప్, చిన్ని లీలాధరరావు,పూర్ణచంద్రరావు, హరినారాయణ,మోహనరావు, రోటరీ సభ్యులు, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలయ్యే వరకు పోరాడాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుండి విడుదల అయ్యేవరకు నిరసన దీక్షలు కొనసాగుతాయని మండల టీడీపీ నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ 29 రోజులుగా చేస్తున్న పోరాటాన్ని ఉధృతం చేయాలని,మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి నిరసన దీక్షలో పాల్గొనాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమే ఈ అక్రమ అరెస్టు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి జగదీశ్వరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామారావు, రాయపాటి సీతయ్య, కే వంశీకృష్ణ, కోయ సతీష్, ఈరపనేని వాసు, పత్తిపాటి వేణుబాబు, సూరిశెట్టి శ్రీనివాసరావు ,కృష్ణవేణి, బోయపాటి సాంబశివరావు షేక్ బాజీ రాయుడు ప్రత్తిపాటి రాజేష్ కి తెలుగు మహిళా కార్యకర్తలు, పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వం దించే వరకూ పోరాటం ఆగదు

విశాలాంధ్ర - వేమూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజా సంఘాలు, మానవతావాదులు అనేక మంది వ్యతిరేకిస్తున్నారని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా ఆదివారం మండలంలోని జంపని గ్రామంలో జరిగిన దీక్షాలో ఆనందబాబు ఆయన మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల కోట్లు దోపిడీ చేసి ఆధారాలతో జైలు శిక్ష అనుభవించిన జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబును కూడా ఏదో విధంగా జైలుకు పంపాలన్న ఉద్దేశంతోనే అక్రమ కేసులు బనాయించారన్నారు. చంద్ర బాబును నిర్బంధించి 30 రోజులవుతున్న ఇంతవరకు ఎటువంటి ఆధారాలు చూపలేక పోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రజల పక్షంగా పోరాటం చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు జనసేన కూడా కలిసి రావటం ఎంతో ఆనందదాయకమన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ మాట్లాడుతూ శాంతియుతంగా జరిగే నిరసన కార్యక్రమాలను కూడా ప్రభుత్వం అణచివేస్తుందని ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను కూడా కాలరాస్తుందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్ద దింపే వరకు టిడిపి జనసేన ఐక్యతతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీకృష్ణ, దండే సుబ్బారావు, డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, షేక్ హనీఫ్, వట్టిప్రోలు యోబు, కొడాలి వెంకట్రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఊస రాజేష్, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, లక్ష్మీ దుర్గ, చందోలు పృథ్వీలత, వాక సుధా అమ్మిశెట్టి కిషోర్, దాది లక్ష్మణరావు, మన్నే పసి,వేల్పుల జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సార్లు జర సోచో...

- మచిలీపట్నం-రేపల్లె-బాపట్ల రైల్వే లైన్ పై మాట్లాడరూ..
- ప్రీ బడ్జెట్ సమావేశాలలో చర్చించాలని వినతి

విశాలాంధ్ర - రేపల్లె : గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని రేపల్లె రైల్వే స్టేషన్ చివరి స్టేషన్ కావటంతో ఏడూ దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. పెనుమూడి-పులిగడ్డ వారధి నిర్మాణంతో 2003 నుండి, కృష్ణా-గుంటూరు జిల్లాలకు రోడ్డు రవాణా సౌకర్యం ఏర్పడటంతో రేపల్లె రైల్వే స్టేషన్‌కు ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. అయితే ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు పెరగలేదు. వల్లభనేని బాలసౌరి ఎంపీగా ఉన్న సమయంలో మచిలీపట్నం-రేపల్లె-బాపట్ల నూతన రైల్వే లైను నిర్మాణం కోసం సర్వేలు చేశారు. తరువాత అధికారంలోకి వచ్చిన ఎంపీల దగ్గర నుండి ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు- కృష్ణా జిల్లాల్లో ఉన్న ఎంపీల వరకు ఎవ్వరూ ఈ లైన్ కోసం పార్లమెంటు సమావేశాలలో చర్చించిన దాఖలాలు లేవు. అయితే ప్రస్తుతం ఈ నెల 10వ తేదీ నుండి కేంద్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ప్రీ బడ్జెట్ సమావేశాలలో మచిలీపట్నం-రేపల్లె-నిజాంపట్నం- బాపట్ల రైల్వే లైన్ ఏర్పాటుపై ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎంపీలు చర్చించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణాభివృద్ధి సంఘం నాయకులు సి.వి మోహన్ రావు, స్థానిక రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ బాబు, గుంటూరు గల్లా జయదేవ్, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలకు వినతి పత్రం అందజేయనున్నట్లు చెప్పారు. 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన వార్షిక బడ్జెట్ అంచనాలను రూపొందించడానికి వివిధ మంత్రిత్వ శాఖలతో పాటు రైల్వే శాఖ సమావేశాలు కూడా జరుపనున్న నేపథ్యంలో రేపల్లె-సికింద్రాబాద్ మధ్య నడిచే డెల్టా ట్రైన్‌లు లింగంపల్లి వరకూ, సికింద్రాబాద్ రేపల్లె మధ్య నడిచే ట్రైన్ ను లింగంపల్లి నుండి రేపల్లెకు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2024-2025 రైల్వే బడ్జెట్ లో రేపల్లె ప్రాంత రైల్వే ప్రయాణికుల సమస్యలను, సౌకర్యాలను కేంద్రం ప్రవేశ పెట్టనున్న ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు చర్చించి ఈ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

సుఖవాసి బసవయ్య సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు దాతలు ముందుకు రావటం అభినందనీయం అని రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ అధ్యక్షులు ఎంఎం సక్సేనా అన్నారు. పట్టణంలోని వీరవల్ల కోటయ్య ఫంక్షన్ హాల్లో ప్రవాసాంధ్రులు డాక్టర్ సుఖవాసి కల్యాణి, ఘంటా జయరామ కృష్ణ దంపతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సక్సేనా మాట్లాడుతూ డాక్టర్ బసవయ్య నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిచి ప్రజాభిమానాన్ని పొందారని అని కొనియాడారు. గత 20 సంవత్సరాలుగా నల్లూరుపాలెం గ్రామంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శ్రీ అంకమ్మ తల్లి గ్రామదేవత ఆలయ నిర్మాణానికి కృషి చేశారని చెప్పారు. ఈ మేరకు డాక్టర్ సుఖవాసి బసవయ్యను ఘనంగా దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం శంకర కంటి ఆసుపత్రి పెద్దకాకాని వైద్య బృందంచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ శైలజ, డాక్టర్ నీరజ క్యాంపుకు వచ్చిన గ్రామీణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన సుమారు 400 మందికి వైద్య పరీక్షలు చేశారు. కంటి శుక్లాలు ఉన్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సుఖవాసి సతీష్ బాబు, మల్లెల రామచంద్ర రావు, అంబటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై ఆందోళనలు

విశాలాంధ్ర - రేపల్లె : విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఈ నెల 9 నుంచి 15వ తేది వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా మండలంలో జరుగు ఆందోళనలు విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను పెంచమని ఎన్నికలలో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి 8 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై పెను భారాలను మోపారని ఆరోపించారు. మండలంలో 11వ తేది నుంచి నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్) నాయకులు మర్రివాడ వెంకటరావు, దొంతు శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు వి. శ్రీనివాసరావు, కె. మోహనరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతన తప్పనిసరి

విశాలాంధ్ర - చీరాల : తమ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి దైవ చింతన అవసరమని, ఎన్నో మానసిక ఒత్తిడిలు కలిగిన ప్రజలకు దైవ సేవకులు బోధించే బోధనలకు వారికి మానసిక ప్రశాంతత కలుగుతుందని అగాపే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి రాజా సిల్వన్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ దైవ సేవకుల దినోత్సవం సందర్భంగా అగాపే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో దైవ సేవకుల సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు దైవ సేవకులు మాట్లాడుతూ తమ కుటుంబాలను వదలి ఎటువంటి స్వలాభం లేకుండా దేవుని సువార్తలో ఉంటున్న సేవకులను గుర్తెరిగి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.నాటి నుండి నేటి వరకు దైవ సేవకులు బోధించిన సువార్త వలనే మనుషులలో హింసాత్మక ధోరణి విడి సహృదయ భావంతో మేలుగుతున్నారన్నారు.ప్రతి ఒక్కరు సహృదయ భావంతో మెలగాలని పరమత భేదం లేకుండా ఉండాలని క్రీస్తు చూపిన ప్రేమ తోటివారిపై చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ సెంటినరి లూథరన్ చర్చ్ దైవజనులు రెవరెండ్ విలియం కెరీ,అడిషనల్ పాస్టర్ రెవరెండ్ పిల్లి దేవదాసు,బ్రదర్ తిమోతి, చీరాల పరిసర ప్రాంతాల నుండి పలువురు దైవజనులు పాల్గొన్నారు.

జగన్ పాలనపై పాట ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల : ప్రముఖ సినీ రచయిత నిర్మాత కోన వెంకట్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై రచించి కంపోజ్ చేసిన గీతాన్ని ఆదివారం వైసీపీ జిల్లా అధినాయకులు ఆవిష్కరించారు. బాపట్ల మార్కెట్ యార్డ్‌లో జరిగిన వైసీపీ ప్రతినిధుల సమావేశంలో గీతాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుచే పాటను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, ఎమ్మెల్సీ చీఫ్ వీప్ ఉమ్మరెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసనసభ్యులు నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, రూరల్ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, కర్లపాలెం,పిట్టలవానిపాలెం అధ్యక్షులు ఎల్లావుల ఎడుకొండలు, లీలా శ్రీనివాసరెడ్డి,దొంతిబోయిన శ్రీనివాసరెడ్డి, మందపాటి పరమానందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డవలప్‌మెంట్ నగదు బాపట్ల టు అమెరికా

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డవలప్‌మెంట్ పేరుతో నగదును వారి అనుచరులు ద్వారా బాపట్లకు చెందిన ఒక పెద్ద వ్యక్తిచే అమెరికాకు పంపిచారని శాసనమండలి చీఫ్ విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. బాపట్ల మార్కెట్‌యార్డులో జరిగిన సభలో ఉమ్మారెడ్డి మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్‌లో చంద్రబాబు చేసిన అవినీతి పూర్తి ఆదారాలతో ఉంటే అవినీతి జరగలేదని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. మరోవైపు జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. వాహనం మీద ఉండి తిరిగితే ఎం కనపడుతుంది రోడ్డు మీదకు దిగి చూడు రోడ్డు ఉందో లేదో తెలుస్తుందని హెచ్చరించాడు. రాజకీయ జ్ఞానం లేకుండా ఎన్నికల సమయానికి ఏదో ఒక యాత్రతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలగడుపుతున్న పవన్ రాజకీయ అజ్ఞానిని అనే విషయం గుర్తించుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ అసలు ఏ పార్టీ ఏ పార్టీ నేతలు గురించి మాట్లాడుతున్నాడో ఆయనకైనా అర్థం అవుతుందా అని ప్రశ్నించాడు. బాబు అవినీతిలో అందరూ భాగస్వాములేనని త్వరలోనే అన్నీ బయటకు వచ్చి సంబం ధం ఉన్న వ్యక్తులంతా జైలు కు వెళ్లటం తప్పదని తెలిపారు.

CHANGE OF NAME

I, Vajja Mahidra (Old Name), @ Vajja Mahidhar chowdary S/o. Vajja Sambasiva rao, resident of D.No : 3-28, Vinjanampadu (po), Yaddanpudi Madal, previously Prakasam Now Bapatla district, A.P. I have changed my name as **VAJJA MAHIDHAR CHOWDARY** (New Name), S/o. Vajja Sambasiva rao. Hereafter my name is **VAJJA MAHIDHAR CHOWDARY** known as (New Name), S/o. Vajja Sambasiva rao